## కాంటా బెట్టిండ్రూ.. ధాన్యం కొంటుండ్రూ




నర్సాపూర్, ఏప్రిల్ 27: ధాన్యం కాంటాకు రైతుల పడిగాపులు అని నమస్తే తెలంగాణ దినపత్రికలో శనివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఆదివారం తిర్మలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం సామగ్రిని సిద్ధం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తూకం వేశారు. తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి


పూజలందుకుంటున్న వన దుర్గామాత

పాపన్నపేట, ఏప్రిల్ 27: ఏడుపాయల వన దుర్గా భవానీ మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బత్తిని రాజు, నర్సింహులు, వరుణాచారి ఏర్పాట్లు చేశారు. వేదపండితులు శంకరశర్మ, పార్థివశర్మ, రాము శర్మ, నాగరాజు శర్మ పూజలు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## గడ్డి లోడు ట్రాక్టర్‌లో మంటలు


కాలిపోతున్న గడ్డిమోపులు

నర్సాపూర్, ఏప్రిల్ 27: గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌లో మంటలు చెలరేగిన ఘటన బ్రాహ్మణపల్లిలో ఆదివారం జరిగింది. బ్రాహ్మణపల్లి రూప్లా తండాకు చెందిన రమేశ్‌నాయక్ ట్రాక్టర్‌లో గడ్డిమోపులు లోడ్ చేసుకుని వెళ్తున్నాడు. విద్యుత్ వైర్లకు తగిలి మంటలు చెలరేగాయి. దీంతో ట్రాక్టర్‌లోని గడ్డిమోపులు తగలబడడంతో డ్రైవర్ రమేశ్ నాయక్ చాకచాక్యంతో హైడ్రాలిక్‌ను లేపడంతో గడ్డిమోపులు కిందపడిపోయాయి. ప్రమాదంలో ట్రాక్టర్, డ్రైవర్‌కు ప్రమాదం తప్పింది.

## బైకు, యాక్టీవా ఢీకొని ఒకరు మృతి


లింగం (ఫైల్)

రామాయంపేట, ఏప్రిల్ 27: టీవీఎస్ ఎక్సెల్‌పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని యాక్టివా ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామరచెర్వు సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా భిక్కనూ రు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వంక లింగం (46) వ్యక్తిగత పనులకు రామాయంపేటకు వచ్చి, తిరుగు ప్రయాణం లో రోడ్డు దాటుతున్నాడు. ఈక్రమం లో హైవేపై వేగంగా వస్తున్న యాక్టీవా ఢీకొట్టింది. దీంతో ఎక్సెల్‌పై ఉన్న లింగం అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు మృతదేహాన్ని తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలి

## కుక్కను తప్పించబోయి.. వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 27: చెట్టుకు బైకు ఢీకొని వ్యక్తి మృతి చెంది న ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొర్విపల్లి శివారు మెదక్ చేగుంట రహదారిపై ఆదివారం జరిగింది. ఎస్సై నారాయణగౌడ్ కథనం ప్రకారం.. మడూర్‌కు చెందిన సందిగళ్ల ఎల్లం (48) వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్‌పై మెదక్ వెళ్తున్న క్రమంలో కుక్క అడ్డు రావడంతో తప్పించబో యి బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొంది. దీంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతి, పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళ అదృశ్యం


రాజేశ్వరి (ఫైల్)


రామాయంపేట, ఏప్రిల్ 27: మహిళ అదృశ్యమైన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్‌కు చెందిన మతం రాజేశ్వరి (35) తన తల్లితో కలిసి ఇక్కడే నివసిస్తున్నది. ఇంట్లో నుంచి వెళ్లిన రాజేశ్వరి కనిపించకుండా పోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల, కుటుంబీకుల వద్ద వెతికినా సమాచారం దొరకలేదు. దీంతో ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. తమ కూతురు రామాయంపేట పెద్దమ్మ గుడిలో పూజలు చేసే పూజారితో చనువుగా ఉండేదని తల్లి ఆరోపించింది. ఈ నెల 21న ఇంట్లో నుంచి వెళ్లి, కనిపించకుండా పోయిందని తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య


చర్చిలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న పాస్టర్లు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 27: కశ్మీర్‌లోని పహల్‌గాంలో ఉగ్రవాదులు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని మెదక్ చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య అన్నారు. ఆదివారం చర్చిలో ప్రార్థనలకు ముందు ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాంతయ్య మాట్లాడుతూ సైనిక దుస్తుల్లో వచ్చి అమాయక ప్రజలపై కాల్పులకు పాల్పడం దారుణమన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేట రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని దామరచెర్వుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పిట్ల పోచయ్య రెండు రోజుల క్రితం మృతిచెందాడు. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మెదక్ బీఆర్ఎస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకొచ్చారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు పాకాల రామారావు, నీల రాజు, కర్రొళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


పెద్దశంకరంపేట: జెండా ఊపి ప్రారంభిస్తున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


అల్లాదుర్గం: ఐబీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్


మనోహరాబాద్: మాజీ జడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ

# ఎల్కతుర్తి సభకు కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

- ఎల్కతుర్తి రజతోత్సవ సభకు భారీగా పయనం
- అన్ని మండలాల ప్రధాన కేంద్రాల్లో జెండావిష్కరణ, ర్యాలీలు, నినాదాలు
- వరంగల్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- పెద్దశంకరంపేటలో గులాబీ జెండా ఆవిష్కరించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- అల్లాదుర్గంలో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్



చిన్నశంకరంపేట: తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు.


శివ్వంపేటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ పార్టీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.


మెదక్ మున్సిపాలిటీ: ఎల్కతుర్తి మహాసభకు కార్యకర్తలతో కలిసి బస్సులో తరలివెళ్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్


చిలిపిచెడ్: మండల కేంద్రం నుంచి రజతోత్సవ సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు



కొల్చారం నుంచి రజతోత్సవ సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు


రామాయంపేట నుంచి ఆర్టీసీ బస్సులో ఎల్కతుర్తి సభకు జితేందర్‌గౌడ్, చంద్రం ఆధ్వర్యంలో తరలింపు

**బీఆర్ఎస్ పార్టీ పురుడుపోసుకుని 24 ఏండ్లు** పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండాను ఎగురవేశారు. పల్లె పల్లెనా సగౌరవంగా బీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది. జై కేసీఆర్, జై బీ ఆర్ ఎస్, జై తెలంగాణ అంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. దారులన్నీ ఎల్కతుర్తి వైపే మళ్లాయి. రెట్టించిన ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు రజతోత్సవ సభకు బయలుదేరారు. అన్ని గ్రామాల్లోంచి ప్రజలు స్వచ్ఛందంగా గులాబీ సభకు తరలివెళ్లారు. రావాలి కేసీఆర్, కావాలి కేసీఆర్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకున్న వ్యతిరేకతను గట్టిగా చాటిచెప్పారు. ఎలక్షన్లప్పుడు అవి చేస్తం, ఇవి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఏడాదిన్నర కాలంలో చేసిందేమీ లేక చతికిలపడ్డారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వస్తేనే మళ్లీ మా బతుకుల్లో వెలుగులు వస్తాయని ఆశాభావంతో గులాబీ సభకు వెళ్తున్నట్లు చెప్పారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్, ఏప్రిల్ 27


పాపన్నపేట నుంచి రజతోత్సవ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు


చేగుంట: నార్సింగిలో బీఆర్ఎస్ జెండాను అవిష్కరించిన నాయకులు


రేగోడ్ నుంచి రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


మెదక్ మున్సిపాలిటీలోని 30వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్


చేగుంట: రంగయ్యగారి రాజిరెడ్డి, కోమండ్ల నారాయణరెడ్డి, మంచికట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ సభకు తరలుతున్న నాయకులు


నర్సాపూర్ నుంచి బస్సులో రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు


వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉత్సాహంగా బస్సులో బయల్దేరిన కొల్చారం బీఆర్ఎస్ నాయకులు


రేగోడులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అల్లాదుర్గం నుంచి రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఎల్కతుర్తి సభకు వెళ్లే ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్లు మల్లికార్జున్‌గౌడ్, జగపతి


చిన్నశంకరంపేట: చందంపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొల్చారంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నిజాంపేట, ఏప్రిల్ 27: మండలంలోని నందిగామకు చెందిన మహమ్మద్ ఖలేదాకు రూ.21 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు స్థానిక నాయకుడు లింగస్వామి బాధిత కుటుంబసభ్యులకు చెక్కును ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజగోపాల్, అంజయ్య, ప్రకాశ్, అంజిరెడ్డి ఉన్నారు.

### నేడు హజ్ యాత్రికులకు శిక్షణ

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 27: జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న వారికి జిల్లా కేంద్రంలోని న్యూ భారత్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం శిక్షణ శిబిరం, వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా హజ్ సొసైటీ బాధ్యుడు ఎజాజుద్దీన్ ప్రకటనలో తెలిపారు.

## అ'పూర్వ' సమ్మేళనం ఆనందదాయకం


నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు

చేగుంట, ఏప్రిల్ 27: 22 ఏండ్ల క్రితం ఒకే చోట, ఒకే తరగతిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఒకే చోట కలుసుకుని ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2002-03లో చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం చంద్రారెడ్డి గార్డెన్‌లో వారు కలుసుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో గురువులు సుధాకర్, రాజు, రత్నాకర్‌రెడ్డి, భార్గవరెడ్డి, పూర్వపు విద్యార్థులు వెంకటరమణ, సుధాకర్, శ్రీకాంత్, శివకుమార్, గఫార్, శ్వేత, కరుణ పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై కళాజాత

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 27: మూఢనమ్మకాలను ఎవరూ నమ్మవద్దని ఎస్ఐ శంకర్ అన్నారు. ఆదివారం ఎస్సీ కాలనీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు.

### సజావుగా మోడల్ ప్రవేశ పరీక్ష

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 27: చిన్నశంకరంపేటలో మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఆదివారం సజావుగా జరిగింది. 6వ తరగతిలో ప్రవేశానికి 200 మంది, 7లో 54 మంది, 8లో 42 మంది, 9లో 30 మంది, 10వ తరగతిలో ప్రవేశానికి ఆరుగురు విద్యార్థులు పరీక్షలు రాశారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

రామాయంపేట, ఏప్రిల్ 27: డెకరేషన్ కమిటీ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సంఘం మండల అధ్యక్షుడు గుడ్ల మహేశ్ అన్నారు. ఆదివారం ఏడుపాయల దుర్గామాత దేవస్థానంలో రామాయంపేట మండల కమిటీ ఎన్నిక జరిగింది. డెకరేషన్ సంఘం మండల అధ్యక్షుడిగా తనను మూడో సారి ఎన్నుకోవడం మంచి పరిణామమని ఆయన అన్నారు. మండల ఉపాధ్యక్షుడిగా హనుమాండ్ల గోవర్దన్, కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా నరేశ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండ్రాల రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.